
# నవభూమి
## మెదక్
అనుబంధం
07 సెప్టెంబర్,2024 శనివారం పేజీలు:3
www.epaper.navabhoomi.in


# పీఏసీఎస్ అభివృద్ధికి దోహదపడాలి



**బెజ్జంకి–నవభూమి :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్న పీఏసీఎస్ అభివృద్ధికి అందరూ దోహదపడాలని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామ శివారులోని పీఏసీఎస్ అధ్వర్యంలో ఏర్పాటుచేసిన పెట్రోల్ బంకును ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ నాస్కాబ్ జాతీయ చైర్మన్ కొండూరి రవీందర్ రావు,పీఏసీఎస్ చైర్మన్ తన్నీరు శరత్ రావుతో కలిసి పునః ప్రారంభించారు. పీఏసీఎస్ అందించే నాణ్యమైన ఇందనాన్ని రైతులు,వాహనదారులు వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ సూచించారు. ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,పీఏసీఎస్ డీఎస్ఓ నాగేశ్వర్ రావు,డైరెక్టర్లు బెజ్జంకి నరేశ్,సీత భూమయ్య,దీటి బాలనర్స్,గూడెల్లి లక్ష్మన్,ఎల్కంటి తిరుపతి రెడ్డి,అన్నాడి రవీందర్ రెడ్డి,సీఈఓ శ్రీనివాసు,సిబ్బంది బుచ్చయ్య,భాను,అనిల్,మల్లేశం, కాంగ్రెస్ శ్రేణులు,అయా గ్రామాల రైతులు హజరయ్యారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ..**

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అయా గ్రామాల 27 మంది లబ్ధిదారులకు సుమారు రూ. 7.48 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.

**రూ. 5 లక్షల ఎక్స్ గ్రేసీయా అందజేత..**

మండల పరిధిలోని తోటపల్లి గ్రామానికి చెందిన సందిరి లక్ష్మన్ ఇటీవల వరద ఉధృతిలో మృతి చెందిన విషయం విదితమే. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మృతుని కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులతో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రభుత్వం అందజేసిన రూ. 5 లక్షల ఎక్స్ గ్రేసీయా చెక్కును బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.

### సమాజంలో
# ఉపాధ్యాయులది ప్రత్యేక స్థానం




**సిద్దిపేట–నవభూమి :** ఉపాధ్యాయులకు సమాజంలో ప్రత్యేక స్థానం ఉంటుందని.. ఎవరికీ దొరకని గౌరవం ఒక ఉపాధ్యాయుడికే దొరుకుతుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని టీటీసీభవన్‌లో గురుపూజోత్సవం సందర్భంగా నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకల్లో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు సిద్దిపేట గౌరవాన్ని కాపాడారని.. పదోతరగతి ఫలితాల్లో జిల్లా రెండోస్థానంలో నిలిచిందంటే అది ఉపాధ్యాయుల ఘనతే అన్నారు. బీఆర్ఎస్ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లిష్ మీడియం, డిజిటల్ విద్యావిధానాన్ని ప్రారంభించామన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రారంభించిన 'మనఊరు– మన బడి' పనులు మధ్యలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆపి వేయడం బాధాకరమన్నారు. రాష్ట్రంలో ఈ విద్యా సంవత్సరం 1700 ప్రభుత్వ పాఠశాలలు, జిల్లాలో 70 పాఠశాలలు మూతపడ్డాయన్నారు. విద్యా వ్యవస్థ ఇంకా బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, ఉపాధ్యాయులకు నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. డీఎస్సీ రిక్రూట్‌మెంట్ పూర్తయ్యే వరకు విద్యా వలంటీర్లను ఏర్పాటు చేయాలన్నారు. సిద్దిపేటకు మంజూరు చేసిన వెటర్నరీ కళాశాలను కొండగల్‌కు ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. ఐదేండ్లుగా సిద్దిపేట పదోతరగతి ఫలితాల్లో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఇదే స్ఫూర్తితో సమిష్టిగా జిల్లాను మరింత అగ్రగామిగా నిలుపుకొందామన్నారు. కార్యక్రమంలో డీఈవో శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### కేసీఆర్ పాలనలో
# పేదింట్లో వెలుగులు



**చేర్యాల–నవభూమి :** కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలోని వివిధ గ్రామాల ప్రజలకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను జనగామలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఆయురారోగ్యాలతో ఉన్నారన్నారు. జనగామ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. ఇటీవల జరిగిన సమావేశాల్లో నియోజవర్గానికి దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం రూ. 200 కోట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. కాంగ్రెస్ సర్కారు చిత్తశుద్ధితో వ్యవహరించి నిధులు మంజూరు చేస్తే నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందన్నారు. కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్‌కు గోదావరి జలాలు పంపింగ్ చేసేందుకు దేవాదుల వద్ద నాలుగు మోటర్లు ఆన్ చేయాలని డిమాండ్ చేశారు. తపాస్‌పల్లి నింపితే అక్కడ నుంచి చెరువులకు నీటిని విడుదల చేయవచ్చని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గ ప్రజలకు నీలిమా దవాఖానలో ఉచితంగా వైద్యసేవలు అందిస్తానని తెలిపారు. కార్యక్రమంలో వీరన్నపేట మాజీ ఎంపీటీసీ బొం దుగుల శివశంకర్ గౌడ్, మాజీ సర్పంచ్ వల్లూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అరిగె కనకయ్య, సోషల్ మీడి యా అధ్యక్షుడు బంగారిగల్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల తర్వాత గురువే దైవం

**సంగారెడ్డి–నవభూమి :** మన సంస్కృతిలో తల్లిదండ్రుల తర్వాత గురువులనే దైవంగా భావిస్తామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లాస్థాయిలో ఉత్త మ ఉపాధ్యాయులకు పురస్కారాలు ప్రదానం చేశా రు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అ నంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్వేపల్లి జయంతి సం దర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించుకోవడం సంతోషకరమన్నారు. విద్యార్థులకు మంచి చెడులు నేర్పించి చీకటి నుంచి వెలుగులోకి పయనించేలా తీర్చిదిద్దేది గురువులే అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్య ను నేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠా లు బోధించడమే కాకుండా సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. బడీడు పిల్లలను బడిలో చేర్పించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉన్నదన్నారు. జిల్లా కలెక్టర్‌గా ఉన్నతస్థానంలో నిలబెట్టిన ఉపాధ్యాయులను గుర్తుచేసుకుంటూ ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వివేకానంద చెప్పినట్లు దేశ భవిష్యత్తు తరగతి గదిలోని నాలుగు గోడల మధ్యనే నిర్మించబడుతుందని మెదక్ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. అనంతరం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో 121 మంది ఉపాధ్యాయులను శాలువా, మెమొంటోలతో సన్మానించారు.



## పది ఏండ్ల అభివృద్ధి మెయిన్ రోడ్లను చూస్తే తెలుస్తాది



**హుస్నాబాద్-నవభూమి :** ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాల అభివృద్ధి హుస్నాబాద్ పట్టణ మెయిన్ రోడ్డు లను చూస్తే తెలుస్తుందని హుస్నాబాద్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బంక చందు ఒక ప్రకటనలో తెలిపారు. నిన్న బిఆర్ఎస్ నాయకులు ప్రెస్ మీట్ పెట్టి ఒక మండల అధ్యక్షులుగా మీకేం తెలుసని అన్న నాయకులకు భారీ వర్షాలతో మీ అభివృధి కనబడలేదా అని ప్రశ్నించారు. రూ.10,000 కోట్లు పెట్టి హుస్నాబాద్ అభివృద్ధి చేశామనే నాయకులు ఏక్కడ చేశారో చూపించాలన్నారు. గౌరవిల్లి ప్రాజెక్టు పూర్తయితే ఎందుకు నీళ్ళు నింప లేకపోయరని అన్నారు. తెలంగాణ ఉద్యమ నాయకుడు పార్లమెంటు సాక్షిగా పోరాడి తెలంగాణ తెచ్చిన నాయకుడు పోన్నం ప్రభాకర్ అన్నారు. మీరు 10 సంవత్సరాలు అబద్దాలతో ప్రజలను మోసం చేస్తే ప్రజలు మిమ్ములను ఓడించారన్నారు. కాంగ్రెస్ నాయకులను విమర్శించే నైతిక హక్కు బిఆర్ఎస్ నాయకులకు లేదని హెచ్చరించారు

## గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలు..



**బెజ్జంకి-నవభూమి :**మండల కేంద్రంలోని అంగన్వాడీల్లో పోషణ మాసం సందర్భంగా గర్భిణి స్త్రీలకు శుక్రవారం శ్రీమంతాలు ఘనంగా నిర్వహించారు.అంగన్వాడీ అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణిలు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ సూపర్ వైజర్ నాగారాణి సూచించారు. అంగన్వాడీ ఉపాధ్యాయులు కనకలక్ష్మి, దార్ల కవిత, జయమ్మ, ఆశా కార్యకర్తలు సౌమ్య, భాగ్యలక్ష్మి, రేణుకా, రజిని, రజిత, వెంకట లక్ష్మి,మహిళలు హజరయ్యారు.


## కుప్పకూలిన గురుమిల వాగు బ్రిడ్జి..

**హైదరాబాద్-నవభూమి** : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం కుష్నూరు గ్రామ సమీపంలో గల గురుమిల వాగు పై ఉన్న లో లెవెల్ బ్రిడ్జి గురువారం కూలిపోయింది. వెంటనే స్పందించిన రెవెన్యూ ,గ్రామపంచాయతీ అధికారులు రాకపోకలు నిలిపివేస్తూ రోడ్డుకు అడ్డంగా బారీకేడ్లు, ముళ్ల కంచను వేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను రోడ్డుకు అడ్డంగా నిలిపారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి వాగులు వంకలు పొంగిపోర్లుతున్నాయి. మంజీరా నది సమీపంలో రోడ్డు దెబ్బతీనడంతో మూడురోజులుగా సిరూర్ %-% రాయిపల్లి మధ్య రోడ్డు ను బంద్ చేయడంతో నారాయణ ఖేడ్ మెదక్, నిజామాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు కుస్నూర్, రాఘవాపూర్ మీదుగా వెళ్తున్నారు. కాగా చీమ్నాపూర్ %-% కుస్నూర్ మధ్య గల గురుమీల వాగు పై దశబ్దాల క్రితం నిర్మించిన లో లెవెల్ బ్రిడ్జి కూలిపోయింది. దీంతో ఈ ప్రాంత ప్రాయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి శ్రావణి కూలిపోయిన బ్రిడ్జిని సందర్శించారు.




# సింగూరుకు భారీ వరద

**మెదక్-నవభూమి :** మెదక్ జిల్లాలోని ఏడుపాయల వనదుర్గమాత ఆలయం ఇంకా జలదిగ్బంధంలోనే ఉన్నది. భారీ వర్షాలకు వరద పోటెత్తడంతో సింగూరు ప్రాజెక్టు రెండు గేట్లను అధికారులు ఎత్తివేశారు. దీంతో ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టు పొంగుతున్నది. వరద ఉధృతికి ఆలయంలోకి నీరు చేరింది. గత ఆరు రోజులుగా ఆలయం నీట మునిగే ఉన్నది. ఈనేపథ్యంలో రాజగోపురంలో ఉత్సవ విగ్రహం ఏర్పాటు చేసిన అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వరద ఉధృతి తగ్గిన తర్వాత అమ్మవారి దర్శనం కల్పిస్తామని ఆలయ ఈవో వెల్లడించారు.సింగూరు ప్రాజెక్టు నుంచి భారీగా వరద వస్తుండటంతో మంజీరా నదిలోకి చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు సూచించారు. వనదుర్గ ప్రాజెక్టువైపు ఎవరూ వెళ్లకుండా బారికేడ్లు ఏర్పాటు చేశారు. కాగా, ఎగువ నుంచి సింగూరు ప్రాజెక్టుకు వరద పోటెత్తింది. ప్రాజెక్టుకు ప్రస్తుతం 28,181 క్యూసెక్కుల వరద వస్తుండగా 15,114 క్యూసెక్కులు దిగువకు వెళ్తున్నది. సింగూరు పూర్తిస్థాయి నీటినిల్వ



29.91 టీఎంసీలు. ఇప్పుడు 28.939 టీఎంసీలు నిల్వ ఉన్నది. జలవిద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి కొనసాగుతున్నది.

# కల్యాణలక్ష్మి కోసం కోర్టు మెట్లు ఎక్కా

**సిద్దిపేట-నవభూమి** : కల్యాణలక్ష్మి లబ్ధిదారుల కోసం మొదటిసారి జీవితంలో హైకోర్టు మెట్లు ఎక్కానని మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేటలోని విపంచి కళానిలయంలో జరిగిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు పాల్గొన్నారు. సిద్దిపేట నియోజకవర్గానికి చెందిన 484 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా రోజులుగా చెక్కుల పంపిణీ కార్యక్రమం పెండింగ్‌లో ఉదని, చెక్కులు పంచుదామంటే ప్రభుత్వ పెద్దలు సహకరించడం లేదని, హైకోర్టులో కేసు వేసి ఆర్డర్ తీసుకొచ్చి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్నామని చెప్పారు. పేదింటి ఆడ పిల్లలకు సాయం చేసేందుకు కల్యాణలక్ష్మి పథకాన్ని కేసీఆర్ ప్రారంభించారన్నారు. మొదటగా రూ.50 వేలతో ప్రారంభమై.. ప్రస్తుతం రూ.లక్షా పదహారు వేలు ఇస్తున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే చెక్కుతోపాటు తులం బంగారం కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆ పథకాన్ని ప్రా రంభించాలన్నారు. పాలు ఏవో, నీళ్లు ఏవో ప్రజలకు ఇప్పుడు తెలుస్తుందన్నారు. హైకోర్టుకు వెళ్లి ఆర్డర్ తెచ్చి చెక్కులు పంచే పరిస్థితి వచ్చిందన్నారు. పేదలకు కేసీఆర్, న్యూట్రీషన్ కిట్లు కూడా రాని పరిస్థితి ఉందన్నారు. ప్రతిఒక్కరూ సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

**పోలీస్ పహారాలో చెక్కుల పంపిణీ**

బీఆర్ఎస్ హయాంలో కడుపునిండా భోజనం పెట్టి కల్యాణలక్ష్మి,



షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కులు అందజేసే పరిస్థితి ఉండేది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిర్బంధాలు, పోలీసు పహారాలో చెక్కులు పంచాల్సిన పరిస్థితి వచ్చింది. గురువారం విపంచి కళానిలయంలో జరిగిన కల్యాణలక్ష్మి చెక్కుల పం పిణీ కార్యక్రమం చూస్తే పరిస్థితి అలాగే కనబడింది. ఎన్నడూ లేనిది సిద్దిపేటలో ఎటుచూసినా పదుల సంఖ్యలో పోలీసులు కనబడుతున్నారని, గతంలో ఇలా ఎప్పు డూ జరగలేదని ప్రజలు మాట్లాడుకుంటున్నారు. బీఆర్ఎస్ నాయకులను, లబ్ధిదారుల కుటుంబసభ్యులను సైతం పోలీసులు లోనికి అనుమతించ లేదు. దీంతో కార్యక్రమం ముగిసే వరకు ప్రతిఒక్కరూ రోడ్డుపైనే నిలుచున్నారు.

# అన్నదాతలను ఆదుకుంటాం

**పుల్కల్-నవభూమి :** భారీ వర్షాలతో నష్టపోయిన అన్నదాతలను ఆదుకుంటామని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. గురువారం సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని సింగూరు ప్రాజెక్టును మంత్రి దామోదర రాజనర్సింహ, కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి సందర్శించారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు వచ్చి చేరడంతో పూర్తిగా నిండింది. ప్రాజెక్టును సందర్శించిన మంత్రి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేసి ప్రాజెక్టు గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. అనంతరం ప్రాజెక్టు దిగువ బాగాన ఉన్న పార్క్ వరకు కాలినడకన వెళ్లి పరిశీలించారు.

పార్క్‌లో పర్యాటకులు పడుతున్న ఇబ్బందులను గ్రహించిన మంత్రి త్వరగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పార్క్ అభివృద్ధి పనులపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అక్కడే స్థానికంగా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న దుకాణాదారులతో మంత్రి ముచ్చటించారు. స్థానికులు మం త్రి దృష్టికి సమస్యలను తీసుకురాగా సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యలను తప్పకుండా పరిష్కరిస్తానన్నారు.

**విద్యార్థులు బాగా చదువుకోవాలి**

మీరు బాగా చదువుకోండి%ా%మీకు అండగా నేనున్నాను పాఠశాలలో మౌలిక సదుపాయాలను దగ్గరుండి కల్పిస్తానని మంత్రి దామోదర రాజనర్సింహ పుల్కల్ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు భోరసానిచ్చారు. పుల్కల్ శివారులోని అదర్శ పాఠశాలను మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అందుకు స్పందించిన మంత్రి విద్యార్థులతో మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా విద్యార్థులు చదువును నిలిపి వేయవద్దన్నారు. చదువుతోనే నేటి సమాజంలో తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఆదర్శ పాఠశాలలో నెలకొన్న ప్రతి సమస్యనూ త్వరలోనే పరిష్కరిస్తానని విద్యార్థులకు భరోసానిచ్చారు. కార్యక్రమంలో కలెక్టర్ వల్లూరు క్రాంతి, అధికారులు ఉన్నారు.



## ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**రాయపోల్–నవభూమి :** సైబర్ నేరాల నియంత్రణకు ప్రజలు సహకరించాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని దౌల్తాబాద్ ఎస్ఐ శ్రీరామ్ ప్రేమ్ దీప్ అన్నారు. గురువారం దౌల్తాబాద్ మండలం దొమ్మాట గ్రామంలో సైబర్ నేరాల పట్ల అవగాహన, గంజాయి ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి ఇతర మత్తు పదార్థాలు వాడకం, మహిళల రక్షణ, షీ టీమ్స్ పనితీరు వంటి అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్, మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు.మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామన్నారు. మహిళల భద్రత మా ముఖ్య బాధ్యత. యువత చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిసకావద్దన్నారు. డ్రగ్స్,గంజాయి ఇతర మత్తు పదార్థాల అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**రాయపోల్–నవభూమి** : విద్యార్థులను అజ్ఞానం నుంచి విజ్ఞానం వైపు నడిపేవారు ఉపాధ్యాయులు అలాంటి ఉపాధ్యాయులు నవ సమాజ నిర్మాణకులని దౌల్తాబాద్ ఏపీఎం యాదగిరి, ఎల్కల్ మాజీ ఎంపీటీసీ వెంకటయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ స్వప్న అన్నారు. గురువారం రాయపోల్ మండలం ఎల్కల్, వడ్డేపల్లి, దౌల్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తి నుంచి మొదలుకొని భారత రాష్ట్రపతిగా ఎదిగి దేశానికి సేవలు అందించారు. తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందని రాబోయే తరానికి విద్య వినయం క్రమశిక్షణతో పాటు భవిష్యత్ కాలంలో విలువలతో కూడిన జీవన విధానంపై విద్యార్థులు అవగాహన కల్పించాలన్నారు. పాఠ్యపుస్తకాలలో ఉండే పాఠ్యాంశాలతో పాటు సామాజిక అంశాలపై కూడా విద్యార్థులకు బోధించాలి అన్నారు. దేశంలో ఎంతో మంది మహనీయులు తమ ప్రాణాలను త్యాగాలు చేసి దేశం కోసం సేవ చేశారని వారందరిని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్కల్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగభూషణం, ఉపాధ్యాయులు శిరీష, నరసింహ, నరేష్, కరుణాకర్, వరప్రసాద్, సుధాకర్, ఐకెపి సీసీలు బాలరాజ్, విజయలక్ష్మి, నాగరాజ్, వైకుంఠం, ఐకెపి సభ్యులు రేణుక, బిక్షపతి, వివోఏలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్ ఆధ్వర్యంలో వృద్ధులకు ఉచిత వైద్య శిబిరం

**రాయపోల్–నవభూమి** : ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో వృద్ధాప్య ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఆయుష్ డాక్టర్ నసీమా, వైద్యాధికారి డాక్టర్ మహారాజ్ అన్నారు. గురువారం రాయపోల్ మండల కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాయపోల్ మండల కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వృద్ధాప్య ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చే వారు 40 ఏళ్ల పైబడిన వృద్ధులు రావాలని కోరారు. ఉచిత వైద్య శిబిరంలో మధుమేహం, రక్తపోటు, మోకాళ్ల నొప్పులు, కీళ్ల నొప్పులు, నడుము నొప్పి, అజీర్తి, కడుపులో మంట, మలబద్ధకం, అర్షమొలలు, దగ్గు, దమ్ము, స్త్రీ వ్యాధులు, మూత్ర సంబంధిత వ్యాధులకు, వైద్య పరీక్షలు చేసి మందులు ఇవ్వనున్నట్లు వారు తెలిపారు.

### అందరూ ముందుకొచ్చి

## బాధితులకు సహాయం అందించాలి





**సిద్దిపేట–నవభూమి** : వరద బాధితులకు సహాయం చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గురువారం సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఖమ్మం వరద బాధితులకు సహాయార్థం సరుకులు తీసుకెళ్తున్న వాహనాలకు జెండాఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాలకు తీవ్రం నష్టం వాటిల్లిందన్నారు. ప్రభుత్వం ప్రజలను అప్రమత్తం చేస్తూ, ముందుగా మేలుకుంటే ప్రాణ నష్టాన్ని తగ్గించే అవకాశం ఉండేదన్నారు.బీఆర్ఎస్ నాయకులతో కలిసి మేము వరద బాధితులకు సహాయం చేసేందుకు ముంపు ప్రాంతంలో పర్యటిస్తే మాపైన కాంగ్రెస్ కార్యకర్తలతో దాడి చేయించడంచోపాటు ఉల్టా కేసులు పెట్టించారన్నారు. కేసులకు భయపడేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. మానవ సేవే మాధవ సేవని అందరూ ముందుకొచ్చి వరద బాధితులకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం గానీ, కాంగ్రెస్ నాయకులు గానీ బాధితులకు కనీసం అన్నం, మంచినీళ్లు ఇవ్వలేకపోయారన్నారు. మాపైన దాడి చేయడానికి వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలపై అక్కడి ప్రజలు తిరగబాడ్డారన్నారు.అయిన మేము భయపడకుండా బాధిత కుటంబాలకు మావంతు సహాయంగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఒకనెల వేత నం విరాళంగా ఇస్తున్నామని చెప్పారు. మా తరహాలో మిగతా పార్టీల నాయకులు ముందుకొచ్చి సహాయం చేయాలన్నారు. ఇండ్లు మునిగిపోయిన వారికి రూ.2 లక్షలు ఇచ్చి ఆదుకోవాలన్నారు. సిద్దిపేట నుంచి ఉడుతభక్తిగా సహాయం పంపిస్తున్నట్లు తెలిపారు. సిద్దిపేటలోని వ్యాపారులు, డాక్టర్లు, నాయకులు, కౌన్సిలర్లు విరాళాలు అందించారని మాజీమంత్రి హరీశ్‌రావు తెలిపారు. ఖమ్మం జిల్లాకు 200 క్వింటాళ్ల సన్న బియా న్ని అందించనున్నట్లు తెలిపారు.

**వరద బాధితులకు సిద్దిపేట ప్రజల విరాళాలు**

వరద బాధితులకు సహాయం అందించాలని మాజీమంత్రి హరీశ్‌రావు ఇచ్చిన పిలుపుమేరకు పట్టణంలోని అనేకమంది వ్యాపారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ముందుకొచ్చి సహాయం అందించారు. సహాయం అందించిన వారిలో అమర్‌నాథ్, కేదార్‌నాథ్ అన్నదాన సేవాసమితి, సిద్దిపేట ధార్మిక సేవా సమితి 500 గ్రాసరీ కిట్లను, విమార్ట్ 500 కిలోల చింతపండు,సిద్దిపేట కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ 400 మెడికల్ కిట్లు, సిటిజన్ క్లబ్ రూ.లక్ష, వైన్స్ అసోసియేషన్‌రూ.లక్ష, ఐఎంఏ రూ.లక్ష, ఎన్‌జీవోస్ భవన్ రూ.50,000, ఉప్పల శ్రీనివాస్ రూ.30,000, కూర శ్రీనివాస్ రూ.25వేలు, రాజస్థాన్ వ్యాపారులు రూ.21000, భూసాని శ్రీను ఫౌల్ట్రిఫారమ్ రూ.21 వేలు, కృష్ణ బాల్దావా రూ.21వేలు, ఇల్లందుల అంజ య్య రూ.11వేలు, అన్నపూర్ణ హార్డ్‌వేర్ రూ.11 వేలు, మున్సిపల్ కమిషనర్ రూ. 11వేలు, అకుల శ్రీనివాస్ రూ.11వేలు, మేడిశెట్టి భాస్కర్ రూ.5వేలు, జగదాంబ పార్‌బాయిల్డ్ రూ. 5 వేలు, తమ్మిశెట్టి వీరే శం రూ.5వే లు, త్రిబుల్ ఎక్స్ నాగరాజు 500 సబ్బులు, సర్ఫ్ ప్యాకెట్లు, ప్రశాంత్ కిరాణం 500 బిస్కెట్ ప్యా కెట్లు, కోర్తివాడ లక్ష్మణ్ 500 దుప్పట్లు, సుబ్రమణ్య దాల్‌మిల్ 150కిలోల పల్లీలు, రామోజీరావు క్వింటాల్ బియ్యం, చీరెలు,స్టీల్ పాత్రలు, అయిత రత్నకర్ 500 టీ ప్యాకెట్లు, జూలూరి సంతోష్ 2 క్వింటాళ్ల బియ్యం, గంజి రాములు 500 కిలోల ఆలుగడ్డ, గోల్డెన్ బేకరీ 2వేల బ్రెడ్ ప్యాకెట్లు, ఇర్షాద్ హుస్సేన్ 350కిలోల బియ్యం, బ్రెడ్, బిస్కెట్లు, క్లాత్ మర్చెంట్ అసోసియేషన్ మార్కెట్ ఎక్స్ రోడ్డు(నరేశ్) బట్టలు, క్లాత్ మర్చెంట్ అసోసియేషన్ (వెంకన్న)బట్టలు, స్వయంవరం సిల్క్స్ బట్టలను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, నాయకులు వేణుగోపాల్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు, దాతలు పాల్గొన్నారు.

**వరద బాధితులకు అండగా వీడియో జర్నలిస్టులు**

వరద బాధితులకు సిద్దిపేట వీడియో జర్నలిస్టులు తమవంతు సహాయంగా రూ.10వేలను గురువారం సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీమంత్రి హరీశ్‌రావుకు అందజేశారు.ఈ సందర్భంగా వీడియో జర్నలిస్టులను ఎమ్మెల్యే హరీశ్‌రావు అభినందించారు. మనవతాదృకృథంలో ముందురావడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో ఎల్లోహర్, గిరి, వెంకట్, నవీన్, చందు, అంజి, నరేశ్, రమేశ్, ప్రవీణ్, కృష్ణ, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నిండిన సింగూరు ప్రాజెక్టు

**పుల్కల్–నవభూమి** : సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు పూర్తిగా నిండిం ది. గురువారం మంత్రి దామోదర రాజనర్సింహ ప్రాజెక్టు 4,6 క్రస్ట్ గేట్లను స్విచ్ ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్టులోకి 27192 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో , 19507 క్యూసెక్కుల ఔట్‌ఫ్లో కొనసాగుతున్నది. దిగువ ప్రాంతాల ప్రజలు, మత్స్యకారులు, గొర్రెకాపరులు నది పరీవాహక ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు సూచించారు.ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 28.749 టీఎంసీల నీరు నిల్వ ఉంది. విద్యుత్ ఉత్పత్తికి 2822 క్యూసెక్కులు విడుదల చేయగా, క్రస్ట్ గేట్లతో 16284 క్యూసెక్కులు, తా లేల్మ ఎత్తిపోతల పథకానికి 31క్యూసెక్కులు, హెచ్‌ఎండబ్ల్యూస్‌కు 80కూసెక్కులు, మిషన్ భగీరథకు 70కూసెక్కులు, వృథాగా 220 కూసెక్కుల నీరు దిగువకు వెళ్తున్నట్లు ప్రాజెక్టు



ఏఈ మహిపాల్‌రెడ్డి తెలిపారు.